www.navatelangana.com

నవతెలంగాణ

ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్

శుక్రవారం 05 మే 2023

1

రాష్ట్ర స్థాయి జిజ్ఞాస పోటీల్లో జిల్లా విద్యార్థులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



నాంపల్లి ఇందిరా ప్రియదర్శిని మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం జరిగిన రాష్ట్రస్థాయి జిజ్ఞాస విద్యార్థి పరిశోధన ప్రాజెక్టు పోటీలు నిర్వహించారు. కాగా గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలకు చెందిన కామర్స్ విభాగం నుండి పరిశీలకులు కే.చంద్రకాంత్ ఆధ్వర్యంలో విద్యార్థినులు రంజిశా, ఆశ్రిత, ప్రణయ, సానియా, శ్రీలయ, వైష్ణవిలు పాల్గొని విద్యార్థులకు వ్యవస్థాపకతపై అవగాహన అంశంపై ప్రదర్శించారు. దీంతో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జలగం అనిత, జిజ్ఞాస కో-ఆర్డినేటర్ ఎం.సంతోష్ కుమార్, సిబ్బంది, విద్యార్థులను అభినందించారు.

వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నిర్మల్

వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మంజులపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా పురపాలక సంఘం తరుపున క్రీడా సామాగ్రిని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలకు క్రీడా సామాగ్రిని అందజేస్తున్నట్లు తెలిపారు. వేసవిలో విద్యార్థులు మొబైల్, టీవీలకు దూరంగా ఉంటూ క్రీడలపై శ్రద్ధ చూపాలని అన్నారు. కార్యక్రమంలో డీఈఓ డాక్టర్ రవీందర్‌రెడ్డి, డీవైఎస్ఓ క్రాంతి కుమార్, స్థానిక కౌన్సిలర్ దర్శనం సాయన్న, ప్రధానోపాధ్యాయులు పద్మ, పీఈటీలు పాల్గొన్నారు.

జేపీఎస్, ఓపీఎస్‌ల వినూత్న నిరసన

- ఏడవ రోజుకు నిరవధిక దీక్ష
- సమ్మెకు వెల్లువెత్తుతున్న పలువురి సంఘీభావం

నవతెలంగాణ-హాజీపూర్

పంచాయతీల్లో సమూల అభివృద్ధికి పడుతున్న తీరు, ఆవేదనను అందమైన ముగ్గు రూపంలో.. ప్రభుత్వం ఆదుకునేలా చూడాలనే పూర్తి నిరసనను బతుకమ్మ ఆటతో తెలియజేస్తూ జేపీఎస్, ఓపీఎస్ వినుత్న నిరసన తెలిపారు. తమను రెగ్యులర్ చేస్తూ జేపీఎస్, ఓపీఎస్ వ్యవస్థను రద్దు చేయాలని కోరుతూ మంచిర్యాల ఐబీ చౌరస్తాలో చేపట్టిన నిరవధిక దీక్ష గురువారం ఏడవ రోజుకు చేరింది. జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన జేపీఎస్, ఓపీఎస్‌లు దీక్షలో కూర్చుని పలు డిమాండ్లతో కూడిన ప్లకార్డులతో నిరసన చేపడుతున్నారు.



ముగ్గులో కష్టాలు.. బతుకమ్మతో నిరసన..

గ్రామాల్లో తాము చేపడుతున్న విధులను, అభివృద్ధి పనులను ముగ్గు రూపంలో తెలియజేస్తూ జేపీఎస్, ఓపీఎస్‌లు ఆవేదన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా బతుకమ్మ ఆటలు ఆడుతూ తమను ఆదుకోవాలని కోరుతూ నిరసన తెలిపారు. ఇక వైఎస్సార్ టీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ కారుకూరి సురేందర్, జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షుడు గర్రెపల్లి మనోజ్‌లు శిబిరాన్ని సందర్శించి సంఘీభవం తెలిపారు. దీక్షలకు కాంగ్రెస్ చెన్నూర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ దాసారపు శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నీలకంఠేశ్వర్‌గౌడ్, నాయకుడు రమేశ్, నేతకాని సంరక్షణ సంఘం అధ్యక్షుడు కామెర శ్రీనివాస్, ఐఆర్పీపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.జయరాజ్, సీపీఎం జిల్లా నాయకుడు గోమాస ప్రకాశ్, నాయకులు నైనాల వెంకటేశ్వర్లు, న్యాయవాదుల సంఘం నాయకుడు కర్రె లచ్చన్నలు పాల్గొని సమ్మెకు సంఘీభావం తెలిపారు.


ఆసిఫాబాద్‌లో..

కాసిపేట : మండల కేంద్రంలో కొనసాగుతున్న జేపీఎస్, ఓపీఎస్‌ల నిరవధిక సమ్మె గురువారం ఏడవ రోజుకు చేరుకుంది. మోకాళ్లపై నిల్చొని కండ్లకు గంతలు కట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంటనే రెగ్యులరైజేషన్ జీఓ విడుదల చేయాలని ప్రభుత్వానికి విన్నవం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆసిఫాబాద్ : తమ సర్వీస్ రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట సమ్మె చేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు వివిధ సంఘాల నాయకుల డిమాండ్ పెరుగుతుంది. ఇప్పటికే జిల్లాలోని సర్పంచులు, ప్రధాన ప్రతిపక్ష పార్టీల నాయకులు మద్దతు తెలుపగా దీక్ష శిబిరాన్ని గురువారం టీఎస్ యుటిఎఫ్ నాయకులు, సిఐటియు నాయకులు సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారంగా రిక్రూట్మెంట్ ద్వారా నియామకం పొంది ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారంగా మూడు సంవత్సరాల ప్రొబేషనరీ కాలాన్ని పూర్తి చేసి ఏడాది గడుస్తున్నప్పటికీ ఇంకా ప్రభుత్వం కాలయాపన చేయడం సరైనది కాదన్నారు. ఉద్యోగ భద్రత లేక అనివార్య పరిస్థితులలో దీక్షకు పూనుకున్నారని తెలిపారు. రెగ్యులరైజ్ చేస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని, అదనంగా పనిచేసిన ఒక సంవత్సరం ప్రొహిబేషనరి కాలానికి కూడా అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ నాయకులు హేమంత్ షిండే, కంపెల్లి ఊశన్న, తంగడిపల్లి రమేష్, సిఐటియు నాయకులు రాజేందర్, కృష్ణమాచారి, పంచాయతీ సెక్రటరీల సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ, నాయకులు ప్రదీప్ గౌడ్, శ్రావణ్ కుమార్ గౌడ్, జిల్లాలోని సెక్రటరీలు పాల్గొన్నారు.

జన్నారం : ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని మండలం జెపిఎస్ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయం ముందు ఏడో రోజు సమ్మెను కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇస్తూ అన్ని బెనిఫిట్స్ అందే విధంగా ప్రభుత్వ ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. గత ఏడు రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం దారుణం అన్నారు. ఈ సమస్యలపై సమ్మె చేస్తూ మృతి చెందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు నివాళులర్పించారు. ప్రభుత్వం కార్యదర్శులపై సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తుందన్నారు. వెంటనే సమస్యలు పరిష్కరించి, విధులకు హాజరయ్యే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మె కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మహేష్, శ్రీనివాస్, లావణ్య, సరిత, ఆజాజ్, విష్ణు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.


కాసిపేట్‌లో..

అకాల వర్షాలతో పొంగుతున్న వాగులు



నవతెలంగాణ-తలమడుగు

మండిపోయే ఎండాకాలంలో మండలంలో కురుస్తున్న వడగళ్ల వానతోపాటు అకాల వర్షాలు కురవడంతో పంటలు నష్టపోవడంతో పాటు వాగలు పొంగుతున్నాయి. గురువారం మండలంలో కురిసిన భారీ వర్షానికి తలమడుగు, సుంకిడి, డోర్లి వంతెనల పైనుండి వర్షపు నీరు ప్రవహించడంతో గంటల తరబడి రాకపోకలు నిలిచిపోయాయి. వర్షాకాలమా ఎండాకాలమా అంటూ మండల ప్రజలు ప్రశ్నించుకుంటున్నారు. రాబోవు ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు కురుస్తాయా లేదా విత్తనాలు నాటిన తర్వాత సకాలంలో వర్షాలు కురవక పోయినట్లయితే పంటల పరిస్థితి ఏంటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొద్ది రోజులుగా కురిసిన వడగళ్ల వానలతో జొన్న పంటతోపాటు మొక్కజొన్న కూరగాయలు తీవ్రంగా నష్టపోయారు. వేసవికాలంలో 43, 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు మండలంలో పెరిగినప్పటికీ అకస్మాత్తుగా వర్షాలు కురవడంతో రైతులు మండల ప్రజలు ఇదేంకాలం అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ రబీ పంటల్లో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-బాసర

మండలంలోని కిర్గుల్(కె) గ్రామంలో గురువారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని బిదరెల్లి పీఏసీఎస్ చైర్మెన్ వెంకటేష్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ వరి రకానికి రూ.2060 బి గ్రేడ్ వరి రకానికి రూ.2040 ధరను ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నర్సింగ్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుధాకర్ రావు, కిర్గుల్ (కే) సర్పంచ్ దేవేందర్, రైతులు పాల్గొన్నారు.

తెలంగాణ భరోసా సభ పోస్టర్ల విడుదల

నవతెలంగాణ-తలమడుగు

మండల కేంద్రంలో బీఎస్పీ నాయకులు గురువారం తెలంగాణ భరోసా సభ పోస్టర్లను విడుదల చేశారు. ఈ నెల 7వ తారీఖున హైదరాబాద్‌కు బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహన్జీ కుమారి మాయావతి రానున్నట్లు తెలిపారు. ఈ సభకు పెద్దఎత్తున ప్రజలు పాల్గొనాలని సభను విజయవంతం చేయాలని మండల ప్రజలను కోరారు. బీఎస్పీ ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్ అన్నారు కార్యక్రమంలో పెగ్గర్ల అరవింద్, గొంటిముక్కుల ప్రసాద్, వినోద్ పాల్గొన్నారు.

'తడిసిన ధాన్యాన్ని కొంటాం'

నవతెలంగాణ-నిర్మల్

అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కొంటామని మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డులో మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. అకాల వర్షాలకు తెలంగాణ వ్యాప్తంగా పంట నష్టం ఏర్పడిందని అన్నారు. నిర్మల్ జిల్లాలో నష్టం తక్కువ జరిగిందని అన్నారు. తడిసిన ధాన్యం రేటు రూ.2,100 నుండి తగ్గుతూ రావడంతో ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాల్‌కి రూ.1962 చొప్పున 14 శాతం తేమ ఉన్నప్పటికీ తీసుకుంటామని అన్నారు. రైతులు అధైర్యపడవద్దని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటోందని అన్నారు. వరికంటే మక్క పంట లాభసాటిగా ఉందని, మొక్కజొన్న కోళ్ల పరిశ్రమకి, బిస్కెట్స్ తయారీకి ఉపయోగకారిగా ఉంటుందని అన్నారు. రైతులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, అదనపు కలెక్టర్ రాంబాబు, జిల్లా రైతు సమితి అధ్యక్షుడు వెంకట్‌రామిరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మెన్ చిలుక రమణ, ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మెన్ ధర్మాజీ రాజేందర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కడెం

మండలంలోని ఎస్సీ, ఎస్టీ కుటుంబాల నివాస గృహాలకు 101 యూనిట్స్ లోబడి విద్యుత్‌ని వినియోగించుకున్న కుటుంబాలు ఇంటి యజమాని కుల ధృవీకరణ పత్రం కడెం విద్యుత్ కార్యాలయంలో అందజేయాలని తహసీల్దార్ చిన్నయ్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కుల ధృవీకరణ పత్రాన్ని అందజేసి 101 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా వినియోగించుకోవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా కుల ధృవీకరణ పత్రం మీ సేవ ద్వారా దరఖాస్తు చేసి తహసీల్దార్ కార్యాలయంలో అందజేస్తే మూడు రోజుల్లో సర్టిఫికెట్స్ జారీ చేయబడునని తెలిపారు.

ప్రారంభమైన పెర్సాపేన్ పూజలు

ఇంద్రవెల్లి : ఆదివాసులు వారి సాంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తారు. ఆడవి తల్లిని నమ్ముకొని వారి ఆరాధ్య దేవతలకు పూజించడం వారి సాంప్రదాయం. మండలంలోని కెస్లాపూర్ గ్రామంలో ఎత్మా సూర్ వారు పేర్సాపెన్ దేవతకు పూజలు చేశారు. గ్రామస్తులంతా ఏకమై గ్రామ పొలిమేరలో దేవతకు ప్రత్యేక పూజలు చేశారు. పేర్సాపెన్‌కు పూజలు చేయడం వల్ల ఆదివాసీ కుటుంబాలకు ఎలాంటి ఆనారోగ్య సమస్యలు రాకుండా చల్లగా చూడాలని ఆ దేవున్ని కోరుకుంటారు. ఆక్కడనే నైవేద్యం, వంటలను చేసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో మెస్రం నాగనాథ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా సరిచూసుకోవాలి

సిర్పూర్(టి) : భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఓటరు జాబితాలో తమ పేర్లను సరిచూసుకోవాలని, ఎలాంటి తప్పులున్న స్థానికంగా ఉన్న రెవెన్యూ సిబ్బందిని కానీ, బీఎల్‌ఓలను కానీ సంప్రదించాలని తహసీల్దార్ రియాజ్ అలీ తెలిపారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమీషనర్ సూచనల మేరకు ఓటరు జాబితాను సవరించాలన్నారు. బీఎల్‌ఓలు, ప్రజా ప్రతినిధులు ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులున్న వార్డుల వారీగా పరిశీలించాలని, నూతనంగా నమోదుచేసుకొనే వారు ఫామ్ నెంబర్(6) ద్వారా తమ పేర్లను ఆన్‌లైన్‌లో కానీ, ఆఫ్ లైన్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ఫామ్ నెంబర్(6), ఇతర వివరాల కోసం ఎన్నికల కమీషనర్ జారీచేసిన ఫారం ప్రకారం సవరించుకోవాలని ఆయన అన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కిజర్ హుస్సేన్, బీఎస్పీ నాయకుడు దుర్గం ప్రవీన్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజల చిరకాల ఆకాంక్షకు ముందడుగు

- రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి భూమిపూజ
- ప్రజల అవస్థలు తీరనున్నాయి : ఎమ్మెల్యే, ఎంపీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ ప్రజలు ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న, పట్టణ ప్రజల చిరకాల కోరిక రైల్వే వంతెన నిర్మాణానికి అడుగు ముందు పడింది. తాంసి బస్ స్టాండ్ వద్ద అండర్ బ్రిడ్జ్, సుందరయ్యనగర్ వద్ద ఓవర్ బ్రిడ్జ్‌లను నిర్మించనుండటంతో పట్టణ ప్రజలు ఏండ్లుగా ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు తెర పడనుంది. వంతెనలు లేని కారణంగా తీవ్ర ట్రాఫిక్ సమస్యలతో పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల వాసులు ఇబ్బందులకు గురయ్యేవారు. రైళ్ల రాకపోకల సమయంలో ఎదుర్కొనే ఇబ్బందులు ఇకపై దూరం కానుండటంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మోడీ కృషి ఫలితంగానే పనులు ప్రారంభం : ఎంపీ

ఈ సందర్భంగా గురువారం ఎంపీ సోయం బాపూరావు, ఎమ్మెల్యే జోగురామన్న కలిసి సంజయ్‌నగర్ నుండి ఆర్టీఏ ఆఫీస్ దగ్గర రైల్వే ట్రాక్ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జ్‌కు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ సోయం బాపూరావు మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలోని తలమడుగు, తాంసి మండలాలకు, పట్టణంలోని పలు కాలనీ వాసులకు ఈ బ్రిడ్జి ఎంతో ముఖ్యమైనదని అన్నారు. దీని పనులు త్వరితగతిన పూర్తి కావాలని ప్రధానమంత్రి, సంబంధిత అధికారులకు రాసిన ఉత్తరాల ఫలితంగా పనులు త్వరగా ప్రారంభమయ్యాయని అన్నారు. ఇందుకు సహకరించిన నరేంద్ర మోడీ ధన్యవాదాలు తెలిపారు. త్వరలో రైల్వే పిట్‌లైన్ పనులు ప్రారంభం కానున్న తరుణంలో రోజుకు కనీసం 50 నుంచి 60 రైళ్లు ఆదిలాబాద్ పట్టణానికి వస్తూ ఉంటాయి. రైళ్ల సంఖ్య పెరిగినప్పుడు పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు మరింత ఉధృతం అవుతాయని ప్రధాని నరేంద్ర మోడీ విన్నవించడం జరిగిందని అన్నారు. దానికి స్పందించిన ఆయన వెంటనే పనులు ప్రారంభమయ్యేందుకు ఉత్తర్వులు జారీ చేశారని గుర్తు చేశారు. ఈ పనులు ప్రారంభమయ్యేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



రూ.91 కోట్ల70లక్షలతో నిర్మాణం : ఎమ్మెల్యే

ప్రజల చిరకాల వాంఛ అయిన రైల్వే వంతెనల నిర్మాణాలు ప్రారంభం కావడం శుభ పరిణామమని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. మొత్తం రూ.91 కోట్ల 70 లక్షలతో వంతెనలు నిర్మించనున్నారని అన్నారు. ఇందులో కేంద్రం రూ.39 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.57 కోట్ల కేటాయించిదని పేర్కొన్నారు. నిర్మాణ పనులను సైతం త్వరలోనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. వివిధ సాంకేతిక కారణాల కారణంగా పనుల ప్రారంభం కొంత ఆలస్యంగా పూర్తయినా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కార మార్గం లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

అనుమానాస్పదంగా యువకుడి మృతి

- ప్రేమ వ్యవహారమే కారణమంటూ అనుమానం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అనుమానస్పదంగా ఓ యువకుడు మృతి చెందిన ఘటన ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని స్వీపర్ కాలనీలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని స్వీపర్ కాలనీలో వినోద్(29) అనుమానాస్పదంగా మృతి చెందాడు. మృతుడు ఓ యువతిని ప్రేమిస్తున్నాడని, ఈ నేపథ్యంలోనే బుధవారం రాత్రి ఆమె ఇంటికి వెళ్లి విగతజీవిగా మారాడని బాధిత కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. అమ్మాయి తరపువారే చంపి ఉంటారని మృతుడి కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ మార్చురీకి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ తెలిపారు.

పోలీస్ స్టేషన్ ఎదుట కుటుంబీకులు, బంధువుల ఆందోళన

తమ కుమారుడిది ముమ్మాటికీ హత్యేనని, బాధ్యులను త్వరగా పట్టుకుని కఠినంగా శిక్షించాలంటూ బాధిత కుటుంబీకులు, బంధువులు, స్థానికులు ఆందోళనకు దిగారు. స్థానిక వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. న్యాయ విచారణ చేపట్టి చంపిన వారిని అదుపులోకి తీసుకోవాలని, కఠినశిక్ష పడేలా చేసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఐ సముదాయించినప్పటికి కుటుంబీకులు వినలేదు. కాగా ఆందోళనతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది.

సాధారణ ప్రసవాలను పెంచాలి

- రక్తహీనత రహిత జిల్లాగా చేద్దాం
- మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

నవతెలంగాణ-నిర్మల్

జిల్లాలో ఆపరేషన్ ప్రసవాలు అరికట్టి, సాధారణ ప్రసవాలను పెంచాలని, రక్తహీనత రహిత జిల్లాగా మార్చడానికి అందరం కృషి చేద్దామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలైన అనీమీయ సే నిర్మల్ ముక్త్, సాధారణ ప్రసవాల ప్రాముఖ్యత పై గురువారం తిరుమల గార్డెన్‌లో ఏర్పాటుచేసిన పునఃశ్చరణ శిక్షణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. జిల్లాను ఆరోగ్య రంగంలో మునుపెన్నడూ లేనంతగా అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. రోగులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించి, వారికి మెరుగైన నాణ్యమైన సేవలు అందే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. త్వరలోనే గర్భిణులకు న్యూట్రిషన్ కిట్స్ అందించి వారి పోషణ, ఆరోగ్య స్థాయిని మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆరోగ్యశాఖలో ఈ నెలలో దాదాపుగా 3,000 మంది కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెట్ చేశామని తెలిపారు. అంతకుముందు ఉదయం శిక్షణ కార్యక్రమాన్ని నిర్మల్ కలెక్టర్ వరుణ్‌రెడ్డి ప్రారంభించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ ధనరాజ్, జిల్లా సంక్షేమ అధికారి విజయలక్ష్మి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రాజేందర్, డాక్టర్ ఇద్రిస్ గౌరీ, డాక్టర్ రజనీ, కార్యక్రమ నిర్వహణ అధికారులు డాక్టర్ రవీందర్ రెడ్డి, డాక్టర్ రాజా రమేష్, డాక్టర్ నయనారెడ్డి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ నిఖిల రాణి, డిప్యూటీ జిల్లా విస్తరణ, మీడియా అధికారి భారె రవీందర్, డిపిహెచ్ఎన్ఓ సాయమ్మ, ఎస్ఓ లక్ష్మి పాల్గొన్నారు.



మురుగు కాలువలు పరిశుభ్రంగా ఉంచాలి

నవతెలంగాణ-తాంసి

వర్షాకాలంలో మురుగు కాలువలను ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా పంచాయతి రాజ్ అధికారి శ్రీనివాస్, కార్యదర్శికి, సర్పంచ్‌కు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని పరిసరాలను మంచి నీటి ట్యాంకులు పరిశీలించారు. పరిశీలనలో భాగంగా పరిశుధ్య కార్మికులకు వర్షాకాలంలో చేసే పనులను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని పరిసరాల్లో మురుగు నీళ్ల నిలవకుండా చూడాలని అన్నారు. మురుగు కాలువలను ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. తాగునీటి ట్యాంకులు పరిశుభ్రంగా ఉంచాలని, బ్లీచింగ్ పౌడర్ వేయాలని అన్నారు. ఇంటి పరిసరాల్లో ఉన్న చెత్తను తొలగించాలని అన్నారు. వర్షాకాలంలో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న రత్న ప్రకాష్, ఈఓపీర్డీ డి.సుధీర్‌రెడ్డి, కార్యదర్శి గంగన్న ఉన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ అందజేసిన పోలీసులు

నవతెలంగాణ-పెంబి

పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను బాధితుడికి గురువారం పెంబి పోలీసులు అందజేశారు. మండలంలోని తాటిగూడ గ్రామానికి చెందిన భుక్యా సుభాష్ జనవరి 12న తన సెల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. తన సెల్‌ఫోన్ పోగొట్టుకున్నట్టు పెంబి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. టెక్ టీం రైటర్ వి.నవీన్ కుమార్ సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్‌ని ట్రేస్ చేయగా రికవరి అయిన మొబైల్‌ని బాధితునికి ఎస్సై రజనీకాంత్ అప్పగించినారు ఎవరైన తమ మొబైల్ పోగొట్టుకున్నట్లయితే పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేయాలని అన్నారు.



హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ప్రవేశాలకి లక్కీడ్రా

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రామాంతపూర్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ఒకటవ తరగతి లో ప్రవేశం కొరకు లక్కీ డ్రా నిర్వహించడం జరిగిందని శిక్షణ సహాయ కలెక్టర్ పి. శ్రీజ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పబ్లిక్ స్కూల్ లో ఆదిలాబాద్ జిల్లాకు కేటాయించిన ఒకటవ తరగతి లో ప్రవేశం కోసం లక్కీ డ్రా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన లక్కీ డ్రా లో నార్నూర్ మండలం దుప్ప పూర్ గ్రామానికి చెందిన కంబ్లే గగన్ గెలుపొందడం జరిగిందని ఆమె తెలిపారు. విద్యార్థికి రామంతాపూర్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లోని ఒకటవ తరగతి లో ప్రవేశం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ లక్కీ డ్రా లో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారిణి సునీత కుమారి, సిబ్బంది నారాయణరెడ్డి, పూర్ణచందర్, విద్యార్థులు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలను విక్రయించకుండా చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా లక్షల ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేసే రైతులకు ఈ ఖరీఫ్ సీజన్‌కు ముందే నకిలి విత్తనాలను రైతులకు అంటగట్టకుండా చర్యలు తీసుకోవాలని యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్ రెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం జిల్లా వ్యవసాయశాఖ అధికారి పుల్లయ్యకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది సోయాబీన్ విక్రాంత్ సీడ్స్ వేసుకొని లక్షల రూపాయలు రైతులు నష్టపోయారనీ అన్నారు. దీంతో నేటికీ పూర్తిస్థాయిలో రైతులకు పరిహారం అందరి పరిస్థితి నెలకొందన్నారు. అయితే ఈ ఏడాది కూడా రైతులకు ఏలాంటి బెడద లేకుండా నకిలీ విత్తనాలను ఖరీఫ్‌కు ముందే విక్రయించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని డీలర్లకు హెచ్చరికలు జారీ చేయాలని కోరారు. డీఏటను కలిసిన వారిలో మాజీ ఎంపిటిసి భీమనవేని వెంకట్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దీపక్‌రావు, తుడం వినోద్ ఉన్నారు.

పాలీసెట్ శిక్షణ శిబిరాన్ని సందర్శించిన డీఈఓ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ లో తెలంగాణ ఆర్యవైశ్య టీచర్స్ (టాటా) అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాలిసెట్ ప్రవేశ పరీక్ష ఉచిత శిక్షణ శిబిరాన్ని గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రణీత సందర్శించారు. ఈ సందర్భంగా ముందుగా ఆ సంఘం ఆధ్వర్యంలో డీఈఓ ను సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ శిక్షణను సద్వినియోగం చేసుకొని ప్రవేశ పరీక్షలో మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. టాటా ఆధ్వర్యంలో ఇలాంటి ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు నర్సింగ్ రావు, సురేష్ భాస్కర్ వార్, సంఘం అధ్యక్షులు డి. వెంకన్న, శిక్షణ శిబిరం ఇన్చార్జులు పాల్దే ప్రసాద్, విలాస్ రాజేశ్వర్, విశ్రాంత ఉప విద్యాధికారి మధుకర్, రవి ప్రసాద్, వెచ్చ రవి, సంతోష్, నిపుణులు శ్రీనివాస్ చంద్రశేఖర్ మహేష్ పండరి పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ- బోథ్

కంటి వెలుగు పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పెస్వే పూజ, బర్లగొంది సర్పంచ్ శిరీష అన్నారు.గురువారం మండలంలోని కోటా(కె), బార్లగొంది గ్రామంలోని కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరిత, సూపర్‌వైజర్ స్వామి ,సిబ్బంది వాణి, గౌతం, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అసత్యపు ఆరోపణలు మానుకోవాలి

నవతెలంగాణ- బేల

పదవిలో ఉన్న లేకున్నా ప్రజా సేవలో పాయల్ శంకర్ ఉన్నారని, వారిపై ఆరోపణలు చేయడం సరికాదని బిజెపి బేల మండల అధ్యక్షులు దత్తా నిక్కం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి అధ్యక్షుడు పాయల్ శంకర్ పై బిఆర్ఎస్ నాయకులు చేసిన ఆరోపణలు తీవ్రంగా ఖండించారు. బిఆర్ఎస్ నాయకులకు మరాఠా సమాజం మీద అంత ప్రేమ ఉంటే ఖోగ్దూర్ బాధితులను ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు.మరాఠా సమాజంలో ఎంత మంది ప్రభుత్వం తరపున లబ్ధిపొందారని ప్రశ్నించారు. కేవలం ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో రాజకీయ లబ్ది కోసం రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు తప్పా మీరు చేసిందేమీలేదని పేర్కొన్నారు.ఖోగ్దూర్ గ్రామంలో పోలీసు బలగాలను పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీధర్ ఠాక్రె, ప్రదీప్ ఖోడే ఠా క్రె సందీప్,సంజయ్ గోడే , విలాస్ ఠాక్రె , జీవన్ రెడ్డి,నవీన్ పోతారాజ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న వేసవి శిక్షణ శిబిరం

నవతెలంగాణ-కడెం

మండల కేంద్రంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో గురవారం విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారని, వేసవి శిక్షణ శిబిరం మండల ఇన్‌చార్జ్ వెంకటరమణ అన్నారు. అలాగే ఈ శిక్షణ శిబిరంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎంపీఓ వెంకటేశ్వర్లు, సర్పంచ్ అనూష లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి మునిరుల్ హసన్, సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. అనంతరం స్థానిక వ్యాపారస్తుడు ఎల్లంకి భూపాల్ విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ చేశాడు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ బోయిని వెంకటరమణ, గ్రామపంచాయతీ సిబ్బంది మోసిన్, నజీర్ పాల్గొన్నారు.

బదిలీల కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ఆదిలాబాద్ జిల్లాలోని కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో పనిచేస్తున్న స్పెషల్ ఆఫీసర్స్, పీజీసీఆర్టీసీలు, సిఆర్టిలు, పీఈటీలు, ఏఎన్ఎం, అకౌంటెంట్స్ బదిలీల కొరకై ఈనెల తొమ్మిదిలోపు వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని డీఈఓ ప్రణీత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ప్రస్తుతం పనిచేస్తున్న కేజీబీవీ లలో రెండు సంవత్సరాల సర్వీస్ పూర్తి అయిన వారు అర్హులని, విల్లింగ్ ఉన్న అభ్యర్థులు మాత్రమే బదిలీల కొరకై దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు వెబ్‌సైట్‌ను సంప్రదించారు.

నర్సరీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి

నవతెలంగాణ-నార్నూర్

నర్సరీపై అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని టీఏ వికాస్ చౌహాన్ నర్సరీ నిర్వాహకులకు సూచించారు. గురువారం మండలంలోని మాన్యాపూర్ గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన నర్సరీలోని మొక్కలను పరిశీలించారు. మొక్కలు రాని చోట వేరే మొక్కలను నాటాలని ఎండలు సమీపిస్తున్న తరుణంలో మొక్కలకు నీరు పోసి కాపాడాలని అదేశించారు. వారి వెంట ఉపాధిహామీ సిబ్బంది నర్సరీ నిర్వాహకులు ఉన్నారు.

ఘనంగా శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి జయంతి వేడుకలు

నవతెలంగాణ- కడెం

మండలంలోని దిల్దార్‌నగర్ గ్రామ సమీపంలో గల ఆటవి ప్రాంతంలో కొండ గుహపై ఉన్న శ్రీ అక్క కొండ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వంశీకృష్ణ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బుర్ర రాజా రమేష్ గౌడ్, మాజీ చైర్మన్ పోతరాజు రమేష్, వైస్ చైర్మన్ తోడిశెట్టి లక్ష్మీరాజం, కోశాధికారి మందపల్లి రామన్న, దిల్దార్ నగర్ సర్పంచ్ విజయస్టీఫెన్, ఎలాగడప సర్పంచ్ సత్యమ్మ గంగన్న, సారంగాపూర్ సర్పంచ్ రాజారెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

- ఆదిలాబాద్ కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్



నవతెలంగాణ-నార్నూర్

తాగునీటి సమస్య పరిష్కారానికి తక్షణం చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం నార్నూర్ మండలంలోని సుంగాపూర్, చోర్‌గావ్ గ్రామాలలో కలెక్టర్ పర్యటించారు. ముందుగా హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహించి, అనంతరం గ్రామస్తులతో కలిసి రెండు కిలోమీటర్లు కాలినడకన వెళ్లి నీటిబావిని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామసభలో పలు సమస్యలపై గ్రామస్తులు కలెక్టర్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. మిషన్ భగీరథ తాగునీటిని ప్రతి రోజు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామస్తుల వినతి మేరకు ఊరి పొలిమేరలో ఉన్న తాగునీటి బావి నుండి పైపులైన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో భాగంగా ట్యాంకర్‌ల ద్వారా నీటిని సరఫరా చేయాలనీ మిషన్ భగీరథ, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. అనంతరం చోర్‌గావ్ గ్రామంలోని నిర్మాణంలో ఉన్న దిశా మోడల్ స్కూల్‌ను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో తహసీల్దార్ తుకారాం, ఎంపీడీఓ రమేష్, మిషన్ భగీరథ డీఈ శ్రీనివాస్, సర్పంచ్ జీజాభాయి జాదవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఈజీఎస్ కూలీలపై తేనెటీగల దాడి

నవతెలంగాణ-ఖానాపూర్ రూరల్

తేనెటీగల దాడిలో గురువారం ఈజీఎస్ కూలీలు గాయపడ్డ సంఘన మండలంలోని నాగపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉపాధి హామీ కూలీలపై తేనెటీగలు దాడి చేయడంతో 15 మంది గాయపడ్డారు. అందులో నలుగురిపై తేనెటీగలు అతిగా దాడి చేయడంతో భయభ్రాంతులకు గురై పక్కనే ఉన్న చెరువులో దూకారు. అంతటితో పెను ప్రమాదం తప్పి ప్రాణాలతో బయటపడ్డారు. వెంటనే స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వడంతో వెంటనే అంబులెన్స్ వచ్చి నలుగురు ఉపాధి కూలీలను ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తేనెటీగల దాడిలో గాయపడ్డ అల్లకుంట విజయ, సురేఖ, బోసు లక్ష్మి, రఘులకు ప్రథమ చికిత్సలు నిర్వహించి ఒక్కరోజు ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో ఉండాల్సిందిగా వైద్యులు సూచించారు. దాడిలో గాయపడ్డ వారికి ఎలాంటి ప్రాణహాని లేదని డాక్టర్ మోహన్ తెలిపారు.

ఉపాధి కూలీలకు న్యాయం చేయాలి...

ఉపాధి హామీ పనికి వెళ్లిన కూలీలపై తేనెటీగల దాడి చేయడంతో గాయపడ్డ వారికి ప్రభుత్వం న్యాయం చేయాలని గురువారం సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు మంచికంటి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. కూలీలకు హాజరు



పట్టికలో హాజరు వేసి కూలి డబ్బులు ఇప్పించాలని అన్నారు. తక్షణ ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే ఉపాధి కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించడం లేదని ఆయన ఆరోపించారు. పనుల సమయంలో టెంట్ కానీ, తాగునీరు, వైద్య చికిత్స కోసం ఫస్ట్ ఎయిడ్ కిట్, వైద్యులు పర్యవేక్షణ లేదని ఆయన ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం ఉపాధి హామీ కూలీల మౌలిక సదుపాయాలపై దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రారంభమైన పెర్సాపేన్ పూజలు



నవతెలంగాణ-నార్నూర్

గాదిగూడ మండలంలోని ఝరి గ్రామంలో గురువారం ఆదివాసుల ఆరాధ్య దైవమైన పెద్దదేవునిగా కొలిచే పెర్సాపేన్, హిరసుక్క, దేవుని ఆదివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాడిపంటలు, పశువులు, తమ కుటుంబ జాతి సుభిక్షంగా ఉండాలనే భావనతో ప్రత్యేకంగా పూజలు చేస్తారని పేర్కొన్నారు. ప్రతి ఏడాది వైశాఖ మాసంలో ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించుకుంటామని వారు తెలిపారు. ఈ ఉత్సవానికి మెస్రం వంశస్థుల మహిళలు, పురుషులు, చిన్న పెద్ద ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో భక్తులు వేలాదిగా తరలివచ్చి పెర్సాపెన్ దేవుని ఊరేగించారు. మొదటి రోజున పెర్సాపేన్‌ను ఆలయం నుంచి కిందికి దింపి తమ తుమ్ములను దేవునికి స్వీకరిస్తారు, రెండవ రోజున పెర్సాపెన్‌ను ఊరేగింపి పెర్సాపేన్ దేవుని మెస్రం వంసుల అల్లుళ్ల దేవ స్నానం చేయిస్తారు. దేవ స్నానం చేసిన నీటిని అందరికి తీర్థంగా ఇస్తారు. కొద్ది సమయం తర్వాత దేవునికి రోమి చెట్టు కింద ఉంచి పూజలు నిర్వహిస్తారు. మరుసటి రోజున అంటే మూడో రోజున గంగ స్నానానికి బయలుదేరి పాప కష్టాలు తొలగిపోవాలని దర్శనమిచ్చి స్నానాలు చేస్తారు. చేసిన వెంటనే భోజన కార్యక్రమాలు నిర్వహించి, అక్కడనుండి నడుచుకుంటూ దేవుని ఆలయానికి చేరుకుంటారు. ఇలా ఎంతో ఉత్సాహంగా ఘనంగా పెర్సాపేన్ మహోత్సవాన్ని నిర్వహించుకుంటారు. ఆదివాసులు ఎంతో మంది ఆడపడుచులు మహిళలు కూడా అధిక సంఖ్యలో తరలివచ్చి దర్శనం తీసుకుంటారు. ఆ తరువాత రాత్రికి మహపూజ కార్యక్రమ మొదలుపెట్టి తెల్లరే వరకు పూజలో నిమగ్నమై ఉంటారు. అదేవిధంగా దేవుని పూజలు పూర్తయిన తరువాత దేవుని ఆలయంలోనే కూర్చోబెట్టి మరుసటి రోజున భక్తులందరూ వగోబా పూజకు సిద్ధమవుతారు. తర్వాత మండ గజిలీ కార్యక్రమం నిర్వహించి, ఉత్సవాన్ని ముగించేస్తారు. ఇలా ఎంతో ఘనంగా అంగరంగ వైభవంగా పెర్సాపేన్ పూజలు నిర్వహించుకుటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కటొడా మెస్రం నాగోరావు, గ్రామ పటేల్ మెస్రం సోము, సర్పంచ్‌లు జాకు, దేవ్‌రావ్, ధన్ను, జైతు పటేల్, మెస్రం నాందేవ్, మెస్రం జనార్ధన్, లక్ష్మణ్, గోవింద్ రావు, శ్యామ్ రావ్, మెస్రం లింగు, భక్తులు పాల్గొన్నారు.

వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలంలోని పీచర గ్రామంలో గురువారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీసీసీబీ వైస్ చైర్మన్ ఎర్ర రఘునందన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘునందన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవాద్దని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న గిట్టుబాటు ధరకు రైతులు తమ ధాన్యన్ని అమ్ముకొని ఆర్థికంగా నీలదొక్కుకొవాలని తెలిపారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఒస రాజేశ్వర్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు శాతం గంగారాం, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ సంగం వెంకటరాజు, స్థానిక సర్పంచ్ బుర్రి లత భూమేష్, ధర్మారం సర్పంచ్ కుర్మ రాజేందర్‌రెడ్డి, ఎంపీటీసీ రాజేశ్వర్, సుమన్ యాదవ్, ఒస మల్లేష్, మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



లక్ష్మీ నర్సింహా స్వామి కళ్యాణానికి సర్వం సిద్ధం



నవతెలంగాణ-దిలావర్‌పూర్

మండలంలోని కాల్వ లక్ష్మీ నర్సింహ స్వామి కళ్యాణ మహోత్సవానికి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి, అన్ని వసతులతో సర్వం సిద్ధం చేశామని ఆలయ కమిటీ చైర్మెన్ నిమ్మల చిన్నయ్య పేర్కొన్నారు. లక్ష్మీ నర్సింహ స్వామి జయంతి సందర్భంగా గురువారం సాయంత్రం అఖండ దీప స్థాపనతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. మే 5వతేది శుక్రవారం లక్ష్మీనర్సింహస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని అన్నారు. 11వ తేదీ గురువారం రథోత్సవం జరుగుతుందని, 13వ తేదీన జరిగే మారు పెండ్లి, ఏకాంత సేవలతో ఈ ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు. లక్ష్మీ నర్సింహ స్వామి కళ్యాణ మహోత్సవానికి నిర్మల్ జిల్లా నలుమూలల నుండి భక్తులు తండోపతండాలుగా తరలివస్తారని తెలియజేశారు. జాతరకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసామని అన్నారు. రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ గంగాధర్ జాతర పరిసర ప్రాంతాల్లోని కోనేరు, పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా క్యూ లైన్లను ఏర్పాటు చేసి, తాగునీటి సౌకర్యాలు కల్పించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సీఐ పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు.

తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ- నార్నూర్

ఈనెల 7న హైదరాబాద్ లో బీఎస్పి పార్టీ అధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ మహెూర్కర్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద బీఎస్పి పార్టీ నాయకులతో కలిసి తెలంగాణ భరోసా సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. సభకు బీఎస్పి పార్టీ జాతీయ అధ్యక్షురాలు ముఖ్యతిథిగా హాజరవుతారని ఈ మహ సభకు ఉమ్మడి జిల్లా ప్రజలు, నాయకులు, కార్యకర్తలు హజరై సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శివాజీ లోఖండే, ప్రమోద్ జాడే, చునార్కర్ రాజశేఖర్, మస్కే సిద్దూ, దుర్గే పంచశీల్ ఉన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-బాసర

రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు చిత్రపటానికి గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పారిశుద్ధ కార్మికులు పాలాభిషేకం చేశారు. పారిశుద్ధ కార్మికులకు వెయ్యి రూపాయల వేతనం పెంచుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మొదటి సంతకం చేసినందుకు కృతజ్ఞతగా పాలాభిషేకం నిర్వహించినట్లు పారిశుద్ధ కార్మికులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు .కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు నాగేష్ ,కిరణ్ ,గంగాధర్, దేవన్న, భారతి భాయి, భోజన్న ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బోథ్: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సురేందర్ యాదవ్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పారిశుధ్య కార్మికులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పారిశుద్ధ కార్మికులకు తమ జీతంలో రూ. వెయ్యి రూపాయలు పెంచడంతో హర్షం వ్యక్తం చేశారు. అలాగే తమ బాధలను దృష్టిలో ఉంచుకొని కార్మికులకు వేతనం పెంచడం తో హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కార్మికులు మిఠాయి లు పంచుకొని ఆనందం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు, గోపి,బోరింగ్ గంగయ్య, సుధీర్, రాజు, శంకర్ కార్మికులు పాలుగోన్నారు.

ఘనంగా రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు

నవతెలంగాణ- కడెం

కడెం మండలంలోని ధర్మాజీపేట్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ పట్నాల ఉత్సవాల్లో భాగంగ మొదటిరోజు గురువారం రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు కుచనపల్లి చిన్న నర్సయ్య ఆధ్వర్యంలో కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, కులస్తులు, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ- జైనథ్

హైదరాబాదులోని సరూర్‌నగర్ స్టేడియంలో ఈ నెల 7వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గడుగు మహేందర్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని ప్రయాణ ప్రాంగణం ముందర గోడప్రతులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సభకు పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ సభకు జిల్లావాసులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు మ్యాన సురేష్, జైనత్ మండల అధ్యక్షులు రావుల పోచన్న, బిఎస్పి నాయకులు కొడిచెర్ల ప్రశాంత్, శివ, మల్లేపల్లి అడెల్లు, స్వామి యాదవ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అందజేత

నవతెలంగాణ-ఇంద్రవెల్లి



ఇద్దరు వ్యక్తులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను పోలీసులు ఆచూకి కనుగొని అదంజేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేర పోలీసులకు సీఈఐఆర్ అనే కొత్త టెక్నాలజీ వినియోగించుకొని మొబైల్ ఫోన్ వినియోగదారులకు అందచేయాలని ఆదేశాలు రావడంతో ఆ టెక్నాలజీని వినియోగించుకొని సెల్‌ఫోన్ లోకేషన్ ఆధారంగా చోరికి గురైన మొబైల్ ఫోన్ లను గురువారం నాడు ఇద్దరు వ్యక్తులకు స్థానిక ఎస్సై డి.సునీల్ అందజేశారు.

కేసీఆర్‌కు మున్సిపల్ కార్మికుల క్షీరాభిషేకం

నవతెలంగాణ-నస్పూర్



మున్సిపల్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు చిత్రపటానికి గురువారం మున్సిపల్ కార్మికులు క్షీరాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మే 1వ తేదీన మే డే సందర్భంగా కార్మికులకు అదనంగా రూ.1000 జీతం పెంచడంతో కార్మికులందరూ హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ ఈసంపల్లి ప్రభాకర్ ,మున్సిపల్ కార్మికుల సంఘం నాయకుడు కొయ్యల వెంకటి ,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టిప్పు సుల్తాన్ వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్



టిప్పు సుల్తాన్ వర్ధంతి వేడుకలు మజ్లిస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆసిఫాబాద్ మజ్లిస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.సల్మాన్ ఖాన్ టిప్పు సుల్తాన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిషర్లతో పోరాటం చేసిన వీరుడు టిప్పు సుల్తాన్ అని కొనియాడారు. టిప్పు సుల్తాన్ అంతులేని జ్ఞాన సంపద ఉన్న వ్యక్తియని, పులినే తన అధికర చిహ్నంగా చేసుకున్న ధైర్యశాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మజ్లిస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కశిఫ్ హష్మీ, కార్యదర్శి మొహమ్మద్ అఫ్జల్, సీనియర్ నాయకులు అజీమ్‌ఉద్దీన్, మొహమ్మద్ అలీ, కలాం అన్సారీ, సభ్యులు ఐమాన్, షాహబాజ్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

ఎవరులేని సమయంలో ఇంట్లో చోరీ

నవతెలంగాణ-వాంకిడి

మండలకేంద్రంలోని హనుమాన్ మందిర్‌వాడకు డోంగ్రి తిరుపతి అనే వ్యక్తి ఇంట్లో గురువారం దుండగులు చోరీకి పాల్పడ్డారని వాంకిడి ఎస్సై సాగర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. డోంగ్రి తిరుపతి గురువారం ఉదయం ఆసిఫాబాద్‌లో నిర్వహించే పెండ్లికి కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లిడు. అదే రోజు సాయంత్రం ఇంటికి వచ్చే సరికి ఇంటిలోని వస్తువులు చిందరవందరగా పడి ఉండడంతో బాదితుడు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇంటి తాళాలు పగులగొట్టి రెండు బీరువాలు తెరిచి అందులో దాచిపెట్టిన నగదు రూ.45 వేలు, తొమ్మిది గ్రాముల బంగారం, నల్లపూసల తాడు కనిపించడంలేదని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

కాంట్రాక్టు కార్మికులందరిని రెగ్యులరైజ్ చేయాలి



నవతెలంగాణ-రెబ్బెన

సింగరేణి మైన్స్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరిని వెంటనే రెగ్యులర్ చేయాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) వర్కింగ్ ప్రెసిడెంట్ రాయిల్ల నర్సయ్య, ప్రధాన కార్యదర్శి చల్లూరి అశోక్ డిమాండ్ చేశారు. చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచడంలేదన్నారు. సీఎంపీఎఫ్ చిట్టీలు ఇవ్వాలని, అదేవిధంగా 7వ తేదీ నుండి 10వ తేదీలోపు వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైపర్ కమిటీ వేతనాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రాజశేఖర్, శేఖర్, ఆశన్న, తిరుపతి, భీంరావు, మహేందర్ పాల్గొన్నారు.

సర్వేను అడ్డుకున్న ఎన్‌హెచ్-63 బాధితులు



నవతెలంగాణ-హాజీపూర్

ఎన్‌హెచ్-63 విస్తరణ కోసం అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు. గురువారం మండలంలోని ముల్కల్ల గ్రామ శివారులో సర్వే నిర్వహిస్తున్న అధికారులను మండలంలో భూములు, ఇండ్లు కోల్పోతున్న 150 మంది బాధితులు అడ్డుకున్నారు. సంఘటన స్థలానికి వెళ్లిన తహసీల్దార్ రాజాలింగు బాధితులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా బాధితులు సర్వేకు అడ్డుపడ్డారు. దీంతో తహసీల్దార్ పోలీస్‌లకు సమాచారం అందించారు. ఎస్సై నరేష్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని సర్వేను అడ్డుకోవద్దని బాధితులకు సూచించారు. అయిన బాధితులు సర్వేను అడ్డుకున్నారు. దీంతో చేసేదేమీ లేక సర్వే అధికారులు వెనుదిరిగారు. అనంతరం డీటీ హరితకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్-63 బాధితుల సంఘం మండల అధ్యక్షుడు కందుల రమేష్, అత్తె సరోజ, వొడ్నాల శ్యామ్ సుందర్, రమేష్, రవీందర్, శరత్, భూమయ్యలు పాల్గొన్నారు.

నేడు వైశాలి బుద్ధవిహార్ ప్రారంభం

- భగవాన్ గౌతమ బుద్ధిడి విగ్రహం ప్రతిష్ఠాపన

నవతెలంగాణ-వాంకిడి

మండలంలోని కన్నర్‌గావ్ గ్రామంలో శుక్రవారం వైశాలి బుద్ధవిహార్ ప్రారంభించి, భగవాన్ గౌతమ బుద్ధుడి విగ్రహం ప్రతిష్ఠాపన చేసినట్టు బుద్ధవిహార్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, వాంకిడి ఎంపీపీ విమలాబాయి, జడ్పీటీసీ అజయ్‌కుమార్, కన్నర్‌గావ్ సర్పంచ్ పెందూర్ సుజాత పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఉదయం ధమ్మ ర్యాలీ, సాయంత్రం కవ్వాలి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరుతున్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-రెబ్బెన

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని గంగాపూర్ సర్పంచ్ పందిర్ల వినోద్ అన్నారు. గురువారం మండలంలోని గంగాపూర్ గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 18 ఏండ్లు పైబడిన వారు కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. పరీక్షలు చేయించుకున్న వారికి మందులు, కంటి అద్దాలు ఉచితంగా అందిస్తారన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు ముంజం వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేంత వరకు పోరాటం

- భూకబ్జాదారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి
- పేదలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు పైళ్ల ఆశయ్య డిమాండ్



నవతెలంగాణ- భీమారం

మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలంలోని బావరావుపేట శివారు సర్వే నెంబర్ 8 లో గల అసైన్డ్ భూములను సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు పైళ్ల ఆశయ్య గురువారం సందర్శించారు. బాబురావుపేట శివారు సర్వే నెంబర్ 8 లో 27 ఎకరాలు అసైన్డ్ ల్యాండ్ భూమి పేదలకు పంచి ఇవ్వగా కౌన్సిలర్, రియల్ ఎస్టేట్ మాఫీయ వాళ్ళు భూములను కబ్జాలు చేసుకొని ప్లాట్ వేసి అమ్ముతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని తెలిపారు. ప్రభుత్వ భూమిని కాపాడుకోవాల్సిన అధికారులు,పేదల పైన కేసులు పెట్టి కబ్జాదారులను కాపాడుతున్నారని మండిపడ్డారు. అసైన్మెంట్ భూములను ప్రభుత్వ,అధికారులు కాపాడకపోతే పేద ప్రజలే భూములను కాపాడుకోవడం జరుగుతుందని వివరించారు. ఇండ్ల స్థలాచ్చేంత వరకు పోరాటం చేస్తారని ఈ పోరాటం ఆగదని పేదలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, కబ్జాదారులపై కేసులు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, అధికారులు జోక్యం చేసుకొని కబ్జాదారుల నుంచి భూమిని కాపాడి భూమిని రీ అసైన్మెంట్ చేసి పేద ప్రజలకు పంచాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు దాసరి రాజేశ్వరి, జిల్లా కమిటీ సభ్యుడు బోడంకి చందు, కోటపల్లి మండల కార్యదర్శి కావేరి రవి, చెన్నూరు పట్టణ కార్యదర్శి ఎండి అవేజ్, ఇళ్లస్థలాల పోరాట కమిటీ నాయకులు మనక్క,ఎస్.కె ఆస్మా, శ్రీనివాస్ ప్రసన్న,రేణుక, సంధ్య,లలిత,సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

- టీడబ్ల్యూజేఎఫ్ నాయకుల డిమాండ్
- మద్దతు తెలిపిన వివిధ పార్టీల నాయకులు
- ప్రభుత్వం వెంటనే అందించాలని డిమాండ్



నవతెలంగాణ-హాజీపూర్

తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే ఇండ్ల స్థలాలు కేటాయించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఇండ్ల స్థలాలు అందించాలనే డిమాండ్ తో గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ ఎదుట నిరవధిక దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు వివిధ జర్నలిస్టు సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తోట్ల మల్లేష్ యాదవ్, గొపతి సత్తయ్య మాట్లాడుతూ సమాజహితమే లక్ష్యంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం ఇంటి స్థలాలు అందిస్తామని ప్రకటించిందని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పలుమార్లు ఈ అంశాన్ని ప్రస్తావించారని తెలిపారు. కానీ రాష్ట్రం ఆవిర్భవించి తొమ్మిదేండ్లు కావస్తున్నా ఇప్పటి వరకు ఇంటి స్థలాల ఇది వరకే కేటాయింపు జరగడం లేదని పేర్కొన్నారు. దీంతో అనేక ఏండ్ల నుంచి జర్నలిస్టులు అద్దె ఇండ్లలో ఉంటూ చేశారు. ఇంటి స్థలాల విషయమై అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులకు కూడా పలుమార్లు వినతిపత్రాలు అందించామని పేర్కొన్నారు. కానీ ఈ ప్రక్రియలో జాప్యం జరుగుతోందని వివరించారు. రాష్ట్రంలో పలుచోట్ల జర్నలిస్టులకు స్థలాలు కేటాయించారని జిల్లాలోనూ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు అందజేయాలని కోరారు. ఈ దీక్షలకు సీపీఐఎం ఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టీ.శ్రీనివాస్,డివిజన్ కార్యదర్శి లాల్ కుమార్,హెచ్ ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు సుదర్శన్, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ నాయకులు శ్రీనివాస్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు నీలకంటేశ్వర గౌడ్, కర్రె లచ్చన్న, ఐ అర్ సీ పీ రాష్ట్ర కార్యదర్శి నైనాల వెంకటేశ్వర్లు, జయరావు,సీనియర్ జర్నలిస్ట్ లు అర్శనపల్లి రాజేష్,రమేష్,సత్యనారాయణ,ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు ఆవుల శ్రీధర్, ఏబీజెఎఫ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పల్ల రాజశేఖర్,మల్లేష్,మధునేష్ ,జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటస్వామి,క్యాతం రాజేష్, అత్తె సాగర్,ప్రభాకర్,లద్దూరి రమేష్,తలారి సమ్మయ్య,గొర్రె లక్ష్మణ్,శ్రీనివాస్, రాజ్ కుమార్,కొట్టే సురేందర్,బుద్దే రవి కుమార్ లు పాల్గొన్నారు.

అజాగ్రత్త వల్లే విద్యుత్ ప్రమాదాలు



నవతెలంగాణ - చింతలమనేపల్లి

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం భద్రత వారోత్సవాల భాగంలో గ్రామ ప్రజలకు విద్యుత్ శాఖ అధికారులు అవగాహన కల్పించి, విద్యుత్ భద్రత గోడపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారి ఫోర్‌మెన్ రమేష్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు అందిస్తున్న రాయితీని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈనెల ఒకటి నుంచి ఏడవ తేదీ వరకు విద్యుత్ భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్మికులు భద్రత సూత్రాల పాటిస్తూ పని చేయాలన్నారు. గ్రామ ప్రజలు విద్యుత్ తీగలు తెగినప్పుడు సంబంధిత సిబ్బందికి తెలియజేయాలన్నారు. విద్యుత్ తీగలు బోర్డులకు దూరంగా ఉండేలా చూసుకోవాలన్నారు, విద్యుత్ ఆదా చేయుటకు వినియోగదారులకు పలు సూచనలు సూచించారు. ఈ సమావేశంలో ఎల్ఐ మధు, జూనియర్ లైన్‌మెన్ సుదర్శన్, గ్రామ పంచాయతీ సిబ్బంది విలాస్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జీఓ నెం.76పై అవగాహన సదస్సు



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

జీఓ నెం.76పై గురించి గురువారం క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయములో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ క్యాతనపల్లి పురపాలక సంఘ పరిదిలో ఉన్న సింగరేణి స్థలాలలో నిర్మించుకున్న 400 ఇండ్లకు సంబంధించిన క్రమబద్ధీకరణను ఈ నెల 7 లోపు డిమాండ్ డ్రాఫ్ట్ (డీడీ) సమర్పించాలని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని ప్రజలు వినియోగించుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంగం కళ, రెవెన్యూ డివిజనల్ దాసరి వేణు, మందమర్రి తహసీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

పట్టణంలోని స్థానిక తవక్కల్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో మంచిర్యాల గురుస్ క్రికెట్ అకాడమీ వారి సహకారంతో విద్యార్థులకు గురువారం సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్ ను పట్టణ ఎస్ఐ, తవక్కల్ విద్యా సంస్థల అధినేత అబ్దుల్ అజీజ్ ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువు విజ్ఞానంతో పాటు క్రీడలు వినోదాన్ని పంచుతాయని అన్నారు. ఆటల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను సమిష్టి కృషిని సత్ప్రవర్తనను పెంపొందించవచ్చుని అన్నారు. సమ్మర్ క్రికెట్ క్యాంపు తో పాటు కరాటే, శాస్త్రీయ నృత్యం నేర్పించబడుతుందని ఈ అవకాశాన్ని రామకృష్ణాపూర్ పట్టణ పరిసర ప్రాంతాల్లోని విద్యార్థులు, క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తి గలవారు తవక్కల్ పాఠశాల కార్యాలయంలో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తవక్కల్ పాఠశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, కరాటే మాస్టర్ శ్రీనివాస్, మహిళా కరాటే కోచ్ జిలకర శిరీష, గురుస్ అకాడమీ కోచ్ లు, తవక్కల్ పాఠశాల పిఈటి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గంగాపూర్ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన



నవతెలంగాణ-రెబ్బెన

మండలంలోని గంగాపూర్ గ్రామంలో గల శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం అన్నదాన సొసైటీ వారి ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. మాజీ ఎంఎల్‌సీ పురాణం సతీష్‌కుమార్ సునంద వివాహ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి, ప్రెసిడెంట్ నగునూరి శ్రీనివాస్, ట్రెజరర్ కొలిపాక కిరణ్, ఎంపీపీ జుమ్మిడి సౌందర్య ఆనంద్, బొమ్మినేని అహల్యాదేవి, పోటు సుమలత శ్రీధర్‌రెడ్డి, మడ్డి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని రైలు ఢీ కొని ఒకరు మృతి

నవతెలంగాణ-రెబ్బెన

మండలంలోని పులికుంట గ్రామ సమీపంలో రైలు ఢీకొని యువకుడు మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఖైరిగూడ గ్రామానికి చెందిన యువకుడు ఆజ్మెర రాంకుమార్(20) గురువారం పులికుంట గ్రామ సమీపంలో గుర్తు తెలియని రైలు ఢీకొని మృతిచెందాడు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మృతి

నవతెలంగాణ-హాజీపూర్



రోడ్డు ప్రమాదంలో హాజీపూర్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రాసమల్ల అశోక్ గౌడ్(33) గురువారం మృతి చెందాడు. హాజీపూర్ ఎస్సై నరేష్ వివరాల ప్రకారం గుడిపేట్ గ్రామానికి చెందిన అశోక్ బుధవారం రాత్రి 11.30 ప్రాంతంలో పడ్తనపల్లి నుండి గుడిపేట్‌కు వెళ్తున్న క్రమంలో వెనుక నుండి గుర్తు తెలియని వాహనం అశోక్ నడుపుతున్న బైక్‌ను డీకొట్టగా కింద పడిన అశోక్ కాళ్ళపై నుండి వాహనం వెళ్లడంతో కాళ్ళు నుజ్జు నుజ్జై తీవ్ర గాయాలపాలయ్యడు.108 వాహనంలో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడని డాక్టర్లు తెలిపారన్నారు. మృతుని అన్న శ్రీనివాస్ గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

మాల మహానాడు మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కోటపల్లి

తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల వెంకటేష్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కుంభాల రాజేష్ సమక్షంలో నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. చెన్నూర్ మండలం అధ్యక్షుడిగా సుద్దాల సమ్మయ్యాను ఎన్నుకోగా ప్రధాన కార్యదర్శిగా బడుగు తిరుపతిని ఎనికయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సమ్మయ్య మాట్లాడుతూ అధ్యక్షుడుగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఏడున తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-కాగజ్‌నగర్

ఈ నెల ఏడో తేదీన హైద్రాబాద్‌లోని సరూర్‌నగర్‌లో నిర్వహించే తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి సిడం గణపతి కోరారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సభకు ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి రానున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలో అధికారపార్టీ ఆగడాలను ఎక్కడికక్కడ నిలదీస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. బహుజనుల ఆలోచనే లేని బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్‌ల అగ్రవర్ణ ఆధిపత్యాన్ని భూస్థాపితం చేసి తెలంగాణలోని బహుజనుల రాజ్యాధికారం కోసం తెలంగాణ భరోసా సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గాన్ని ఆంధ్రా పాలకుల చేతి నుండి విముక్తి కల్పించడం బీఎస్పీతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రవీణ్, పట్టణ అధ్యక్షులు నక్క మనోహర్, నాయకులు రేణికుంట్ల శ్రీనివాస్, ముక్త్యార్ రూమీ, రాజేశ్, శోభన్ పాల్గొన్నారు.

చెరువు పూడిక తీత పనులు ప్రారంభం

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని పల్లంగూడ గ్రామ పంచాయతీలో ఉర చెరువు పూడికతీత పనులను సర్పంచ్ దుస్స విజయ ప్రారంభించారు. అమృత్ సరోవర్ పథకంలో భాగంగా రూ.8.70 లక్షల నిధులతో చేపట్టిన పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చంద్రమౌళి, ఉప సర్పంచ్ సతీష్, ఈజీఎస్ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

టీఏజీఎస్ మహాసభలకు తరలిన ప్రతినిధులు



నవతెలంగాణ-కాగజ్‌నగర్

ఈ నెల 5, 6 తేదీలలో భద్రాచలంలో నిర్వహించే తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్) రాష్ట్ర మహాసభలకు కుంరంభీం ఆసిఫాబాద్ జిల్లా నుండి ప్రతినిధులు గురువారం తరలివెళ్లారు. ఈ మహాసభలకు జిల్లా నుండి 42 మంది ప్రతినిధులు ఎంపిక కాగా వీరంతా కాగజ్‌నగర్ నుండి రైలులో బయల్దేరారు. ఈ మహాసభలలో ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల ఆదివాసీలకు జరుగుతున్న నష్టాలపై చర్చించి, రాబోయే రోజులలో ఆదివాసీల హక్కుల కోసం చేయబోవు పోరాటాల రూపకల్పన చేయనున్నట్లు సంఘం జిల్లా కార్యదర్శి నేర్పెల్లి అశోక్ తెలిపారు. మహాసభలకు బయల్దేరిన వారిలో టీఏజీఎస్ జిల్లా అధ్యక్షులు మాలాశ్రీ, ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు దిగిడ బక్కన్న, లక్ష్మి, సుంకె లక్ష్మి, బండి మల్లేష్, సిడాం శంకర్‌తో పాటు ఎనిమిది మండలాల ప్రతినిధులు ఉన్నారు.